ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ ను త్వరలో ప్రారంభిస్తాం

మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి.

మంచాల- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్బార్డ్ (జూన్ 29) : మంచాలమండలం ఆరుట్ల గ్రామంలోసొసైటి బ్యాంక్ ఆవరణలో మంచాల వ్యవసాయసహకారసంఘంఆధ్వర్యంలో ప్రియతమ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి.రంగారెడ్డి సహకారంతో రైతులకోసం నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులను పాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించిన మంచాలవ్యవసాయ సహకార సంఘంచైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి మంచాల మండల పంచాయతీరాజ్ శాఖఅధికారులు డి.ఈ అబ్బాస్,ఏ.ఈ మల్లారెడ్డి, ఈసందర్భంగా చైర్మెన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరుట్లగ్రామంలో రైతులకుఇచ్చిన మాటప్రకారం కూరగాయల మార్కెట్ నిర్మాణం పనులుశరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. రైతులు కూరగాయలు అమ్ముకోవటానికి అన్నివసతులతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్లుఏర్పాటుచేస్తున్నామన్నారు. రాబోయేరోజుల్లో రైతులుపండించిన కూరగాయలు నగరానికి వెళ్లిఅమ్ముకోకుండా ఆరుట్ల మార్కెట్లోనే రైతులు కొనుగోలు చేసుకునేలా ప్రణాళికరూపొందిస్తామని అన్నారు. ఆరుట్లకూరగాయలమార్కెట్లోరైతులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా వసతులుకల్పించి. ఆదర్శకూరగాయలమార్కెట్ గా పేరుపొందేలా తీర్చిదిద్దుతాం. త్వరలోమార్కెట్ పనులుపూర్తిచేసి ప్రారంభిస్తామఅన్నారు. కూరగాయాల మార్కెట్ నిర్మాణానికి అన్నివిధాలసహకరించిన ప్రియతమ ఇబ్రహీంపట్నంఎమ్మెల్యేమల్ రెడ్డిరంగారెడ్డికి ప్రత్యేక.ధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లు విజయమూరి రాంరెడ్డి, జెనిగె వెంకటేష్ యాదవ్, ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం కప్ప కామన్న పండుగ

చింతపల్లి-నేటి ప్రభాత సూర్య (జూన్ 29) : వర్షాలు కురవాలని కోరుతూ కప్పలను పూజించే ఒక జానపద సంప్రదాయం. దీనిలో భాగంగా, కప్పలను ఊరేగింపుగా తీసుకెళ్లడం లేదా కప్పలకు పెళ్లిళ్లు చేయడం వంటి కార్యక్రమాలు చేస్తారు. తెలుగు రాష్ట్రాలలో, ముఖ్యంగా వర్షాలు లేనప్పుడు, రైతులు ఈ పండుగను జరుపుకుంటారు. కప్పలు అరిస్తే వర్షాలు కురుస్తాయని నమ్మకం. ఈ పండుగలో భాగంగా, కప్పలను కర్రలకు కట్టి ఊరేగింపుగా తీసుకెళ్ళడం, డప్పు వాయిద్యాలతో ఇంటింటికీ తిరగడం, వాన దేవుడిని ప్రార్థించడం వంటివి చేస్తారు. కొన్ని ప్రాంతాలలో, కప్పలకు పెళ్లిళ్లు కూడా చేస్తారు. ఇలా చేయడం వలన వరుణదేవుడు సంతోషించి వర్షాలు కురిపిస్తాడని వారి నమ్మకం. ఇదే ఆనవాయితీగా చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామంలో ఆదివారం వరుణ దేవుడు వర్షించాలని రైతులు, ప్రజలు కప్ప కామన్న పండగ కార్యక్రమం నిర్వహించారు. వరుణుడు కరుణించి పాడి పంటలు పాండాలని, పశుపక్ష్యాదులు సళ్లగా వుండాలని ఇంటింటికి తిరుగుతూ దేవతలను వేడు కోవడం జరిగింది. ఈకార్యక్రమంలో హరిహనాపురం గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నవారు.

లోయర్ మానేరు డ్యామ్ లో చేపల వేటకు వెళ్లి జాలరి గల్లంతు.

ఆచూకీ కోసం జాలర్లు ఇంకా గాలింపు

గన్నేరువరం- నేటి ప్రభాత సూర్య: గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గువ్వా రవి (43) ఆదివారం మధ్యాహ్నం లోయర్ మానేరు డ్యామ్ లో చేపలు పట్టడానికి తెప్ప సహాయంతో డ్యామ్ నీటి లోకి వెళ్ళగా వేగంగా వీచిన గాలికి మూలంగా తెప్ప కొట్టుకొని పోయి నీటిలో మునిగిపోయినట్టు స్థానికులు తెలిపారు. గల్లంతైన రవికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.గల్లంతైన అతడి ఆచూకీ కోసం స్థానిక జాలర్లు ఇంకా గాలింపు కొనసాగిస్తున్నారు.

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

రాజంపేట ప్రభాత సూర్య ప్రతినిధి : నందలూరు మండలం నందు ఆదివారం అంతరాష్ట్ర దొంగల ముఠాను నందలూరు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి.రమణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే సూచనల మేరకు నందలూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో, నందలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం మధ్యాహ్నం 02 గంటలకు ముద్దాయిలు ఒకే కుటుంబానికి చెందిన ఆవుల సంజీవు, వయస్సు 60 సం.లు, ఆవుల ఈశ్వరమ్మ, వయస్సు: 50 సం. లు ఆవుల ప్రమీల వయస్సు 23 సం. లు వీరు ముగ్గురు నంబులపూలకుంట (ఎన్.పి.కుంట),శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన వీరందరూ బ్యాగులు పట్టుకొని ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా, నందలూరు ఎస్ఐ వి.మల్లికార్జున రెడ్డి, రాజంపేట రూరల్ సిఐ బి.వి. రమణ, సీసీఎస్ సిఐ యం.చంద్రశేఖర్ లు వీరిని పట్టుకొని సుమారు 250 గ్రాముల బంగారం, 14 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం వీరిపై కేసుని నమోదు చేసి రిమాండుకు పంపినట్లు వారు తెలిపారు.

నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారింది

బి ఆర్ ఎస్ వి చింతపల్లి మండల అధ్యక్షుడు ఆరెకంటి జగన్.

చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(జూన్ 29) :కూలి పని చేసి తమ పిల్లలని చదివిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకి ఈరోజు చదువు కోవాలా తన పిల్లలకి చదువు కొనాలా అర్థం కాని పరిస్థితిలో తల్లిదండ్రులు ఉన్నారని, ఈవిద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నా విద్యాశాఖ అధికారుల తనిఖీలు శూన్యమని, చింతపల్లి బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు ఆరకంటి జగన్ అన్నారు. విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగు రంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మాయలో పడేసి అధిక ఫీజులు వసూలు చేస్తు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల ముసుగులో అధిక ఫీజుల మోత మోగిస్తున్నాయన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ, పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆయా పాఠశాలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని ఆరు కంటి మురళి డిమాండ్ చేశారు.

హైదరాబాద్ ఎయిర్పోర్ట్లో యలమంచి ఉదయ్ కిరణ్ కి

-ఘన స్వాగతం, మియాపూర్ ఆర్ బీఆర్ కాంప్లెక్స్ లో సంబరాలు

హైదరాబాద్ ఎయిర్పోర్ట్కు చేరుకున్న సందర్భంగా, యలమంచి ఉదయ్ కిరణ్ కి మియాపూర్ యువజన సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవల గౌరవ డాక్టరేట్, సేవా రత్న అవార్డులు అందుకున్న సందర్భంగా, ఈ సన్మాన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్లోని ఆర్ బిఆర్ ప్రాంగణంలో వైభవంగా సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గౌరవార్థంగా కేక్ కటింగ్, పటాకులతో నిర్వహించిన ఈ వేడుకలు, స్థానిక యువతలో ఉత్సాహం నింపాయి, యలమంచి సేవా పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించాయి.ఈ సత్కార కార్యక్రమంలో వినోద్, రాకేష్, నాని, వంశీ, నాగ సాయి, ప్రవీణ్, రత్నాచారి, సింహాచలం, వంశీ, తులసి, అభిజీత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

-పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-పటేల్ గూడ బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

-అతి త్వరలో కోటి రూపాయల సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పఠాన్ చేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని. మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులై నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ, ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని, వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై కవిత వ్యాఖ్యలను ఖండించిన

-టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్..కట్ట వెంకటేష్ గౌడ్

కేసీఆర్ కురాజకీయ బిక్ష పెట్టిందే మా తెలుగుదేశం పార్టీ తెలంగాణ సెంటిమెంట్ తో పది సంవత్సరాలు తెలంగాణ ప్రజల రక్తం పీల్చుకొని తాగిన మీరు, చంద్రబాబు నాయుడుని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు కాలేశ్వరంలో చేసిన దోపిడీ వెలకట్టలేనిది, తెలంగాణలో బతుకమ్మలే ఎవరికి తెలియనట్టుగా బతుకమ్మలాడిచ్చి వేలకోట్లు దోచుకోమని బడుగు బలహీన వర్గాల బతుకులు నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ తెలిపారు. ప్రపంచ మహిళా లోకమే తలదించు కునేటట్టుగా లిక్కర్ స్కాం చేసి భారతదేశంలో ఆర్థిక మూలాలని దెబ్బ కొట్టిన మొదటి మహిళగా చరిత్రలో నిలిచినావు ఇలాంటి దుర్మార్గము మహిళవు చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు నీకెక్కడిదమ్మా నిన్నటి వరకు మీ అన్న దుర్మార్గుడని ఒక డ్రామా ఆడి మళ్లీ పోయి నీఅయ్యా సంకన చేరి పూటకు ఒక మాట మాట్లాడే చరిత్ర మీది, ఫోన్ టాపింగుతో ఎంతోమంది మహిళల జీవితాలను సర్వనాశనం చేసిన నీచ చరిత్ర, వ్యాపారస్తుల ఫోన్లు టాప్ చేసి ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులలో వాటాలు తీసుకున్న దుర్మార్గం చరిత్ర మీది, మీ అయ్య మొదటి సారి గెలిచింది. తెలంగాణ సెంటిమెంట్ తో రెండోసారి గెలిసింది. ఫోన్ టాపింగ్ తో అంతేతప్ప మీరు గొప్పోళ్ళు కాదు చరిత్రహీనులు అని గుర్తుపెట్టుకోండి బనకచర్లపై బీఆర్ఎస్ కాంగ్రెస్ ఓట్ల రాజకీయాలతో అవగాహన రాయిత్యంతో మాట్లాడుతున్నారు అని అన్నారు. సముద్రంలో కలిసిపోయే నీరును బనకచర్లకు మలుపుకొని రాయలసీమ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా చేయాలని సంకల్పంతో చంద్రబాబు నాయుడు చూస్తున్నారు. అంతే తప్ప తెలంగాణపై ప్రేమ లేక కాదు, తెలంగాణను అభివృద్ధి చేసిందే చంద్రబాబు నాయుడు విజన్ 20 - 20 అభివృద్ధి ఫలాలు తింటూ గొప్పలకు పోవడం సరికాదని కాంగ్రెస్ బీఆర్ఎస్ కు హెచ్చరిస్తున్నా రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడుని విమర్శిస్తే మీరు మీ పార్టీ కనుమరుగైపోవడం ఖాయం భారతదేశంలో ఉన్న ఇతర ముఖ్యమంత్రులు చంద్రబాబుని ఆదర్శంగా తీసుకున్నరు. అంత గొప్ప విజన్ కలిగిన నాయకుని ఏదో విధంగా విమర్శిస్తే హైలెట్ అయిపోతాను అనుకుంటున్నావేమో ఆవిరై పోతావు జాగ్రత్త అని హెచ్చరించారు.

మెదక్ ఎంపి రఘునందన్ రావు ను పరామర్శించిన

-ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి

ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావును పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం.

రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి.

టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం పటిష్ట పరచడంలో టియస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ముందు ఉండాలని, టీఎస్ యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు పనిచేసే ఆయా ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలలో స్టడీ అవర్ నిర్వహణకు అదనపు సమయం కేటాయించాలని కోరారు.ఈవిద్య సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు సకాలంలో అందించి నందుకు, ఈసారి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు అందించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల అవసరమేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అలా కాకుండా జిల్లా కేంద్రానికి, హైవే లకు దగ్గర్లో గల ప్రాంతాలకు ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం డిప్యుటేషన్లు చేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తీరు మారకపోతే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని హెచ్చరించారు. పిఆర్సి గడువు తీరినందున పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మరో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి మాట్లాడుతూ జూలై చివరి నాటికి సంఘ సభ్యత్వం పూర్తి చేయాలని జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కోరారు. ఈ

మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి

కోదాడ పశువుల సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు ఆదివారం కోదాడ సంత జరుగుతున్న తీరు రహదారి బిల్లులు మౌలిక సదుపాయాలు పరిశీలించి వ్యాపారస్తులతో మాట్లాడుతూ సంతలో తాగునీరు పరిశుభ్రత మౌలిక సదుపాయాలు కల్పించి కొనుగోలుదారుడు అమ్మక దారులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సంతలో వ్యాపారాలు సజావుగా జరిగేందుకు పాలకవర్గం సిబ్బందితో కలిసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని పనిచేస్తున్నామన్నారు. సంతలో పేకాటడితే సహించేది లేదని ఎవరైనా వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లయితే తనకు సమాచార ఇవ్వాలని రైతులకు వ్యాపారస్తులకు చైర్పర్సన్ తెలిపారు.ఆంధ్ర తెలంగాణ ఇతర ప్రాంతాల నుండి సంతకు వచ్చేపోయే పశువుల వాహనాలను ఆపి కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యాపారస్తులు చైర్పర్సన్ ను చెప్పగా వ్యాపారస్తుల సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్కటిగా వారి సమస్యను పరిష్కారం చేస్తున్నామన్నారు కొనుగోలుదారుడు అమ్మకదారుడు నిర్భయంగా సంతలో నేవ్యాపారులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచనలు సహకారంతో కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల తోనే అభివృద్ధిలో కోదాడ ముందుకు దూసుకుపోతుందన్నారు.

బీసీ కుల జన గణన చేపట్టాలి

జూలై 14న కలెక్టరేట్ల ముందు ధర్నా.

చింతకింది కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శిలి.

: బీసీ ఉద్యమాలకు తలోగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా తక్షణమే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని కుమారస్వామి డిమాండ్ చేశారు,తమ్మెర భవన్ లో వలబోజు వెంకన్న అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజుతో కలిసి కుమారస్వామి మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో వెనక్కి నెట్టివేయబడ్డారనీ,గత మూడున్నర దశాబ్దాలుగా బీసీలు అన్ని రంగాల వారు ఉద్యమాలు చేస్తున్నా అగ్రకుల పార్టీలు పట్టించుకోకపోగా, అగ్రకులాలు పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఆగమేఘాల మీద తీసుకువచ్చి అమలు చేస్తున్నారన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు బీసీలు వ్యతిరేకం కాదన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల తరహాలోనే బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి తక్షణమే జనాభా లెక్కలతో 2025సంవత్సరం లోనే దేశవ్యాప్తంగా కుల జనగణన చేపట్టాలన్నారు.తమ ప్రభుత్వం కుల జనగణనకు వ్యతిరేకమంటూ ప్రకటించిన మోడీ ప్రభుత్వం,

హరీష్ రావుకు ఘన స్వాగతం

హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ

(లోకల్ గైడ్ న్యూస్ షాద్ నగర్) బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ గారి తండ్రి మూడవత్ గోప్య నాయక్ గారు మృతిచెందిన కారణంగా రాంబాల్ నాయక్ ని పరామర్శించడానికి వస్తున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారికి తిమ్మాపూర్ ముఖ్య కూడలి వద్ద ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, కొండారెడ్డిపల్లి మాజీ శేఖర్ పంతులు, పిఏసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రాజ్ మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అజయ్,జంగిల్ కుమార్,బీ ఆర్ ఎస్ నాయకులు శివచారి,పద్మారావు,దినేష్ సాగర్, సుధీర్, గుట్ట రాజు, కాడాలా శ్రీశైలం, పెంజర్ల జైపాల్,అనిల్ గూడూరు సురేష్,గూడూరు గణేష్, నవాజ్ తదితరులు హరీష్ రావు కి స్వాగతం పలికారు.

ఉద్యోగులకు పదవీ విరమణ సహజం ఏఎస్ డబ్ల్యూఓ రవీందర్

లోకల్ గైడ్ మంచిర్యాల :లక్షెట్టిపేట, జూన్ 29: ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నిర్వహించిన ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే క్రమంలో ప్రతి ఉద్యోగి ఎంతో కష్టపడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. అంకిత భావంతో సుమారు 35 ఏండ్లు సర్వీస్ ను పూర్తి చేసుకోవడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకోవాల్సి ఉంటుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు బోనగిరి సుక్కమ్మ అందించిన సేవలు మరువలేనివన్నారు.అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యంగా వసతి గృహ విధుల నిర్వహణ కత్తిమీద సాము అని వివరించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించే క్రమంలో వంట మనిషి బాధ్యత ఎంతో ముఖ్యమైనదని వివరించారు. అనంతరం పలువురు వసతి గృహ సంక్షేమాధికారులు ఉద్యోగ నిర్వహణలో గల బాధ్యతలు సవాళ్ళ గురించి వివరిస్తూ రిటైర్మెంట్ వరకు పని చేయడం గర్వకారణమన్నారు. అనంతరం సుక్కమ్మ - లింగయ్య దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు రాజు, రాజ గోపాల్, శ్రీనివాస్, కిషోర్,ప్రశాంత్, కుమార్, సునీత రాణి, సద్గుణ, గోపాల్, వసతి గృహ సిబ్బంది జూనీ,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి..!!

సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్రయువజన అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్..

తెలంగాణ, మహబూబాబాద్ టౌన్ :కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల కంటే ముందు రిజర్వేషన్ అమలు కాని యెడల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీసీ బలగం ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో బీసీ వర్గాల హక్కులను రక్షించడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్క బీసీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గతంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అధికారికంగా హామీ ఇచ్చింది ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 18 నెలలు గడిచిపోయిందని బీసీల రిజర్వేషన్ అమలు అయ్యాకనే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కంటే ముందే కామారెడ్డి డిక్లరేషన్ హామీని కచ్చితంగా బేషరతుగా అమలు చేసి తీరాలన్నారు.చేయని యెడల బీసీ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు స్వయంగా బరిలోకి దిగుతారని స్పష్టంచేశారు.బీసీ వర్గాల రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదుఈ సందర్భంగా హెచ్చరించారు.సామాజిక న్యాయం కోసం బీసీ వర్గాలు ఎప్పుడూ వెనక్కి తగ్గవనికాంగ్రె